# తోలుబొమ్మలాటప్పుడు



మా ఆఫీసు వార్షికోత్సవ సందర్భంగా ఇంటికి తెచ్చుకున్న ఫైళ్ళల్లో నేను తల దూర్చి కూర్చుని ఉండగా, రాత్రి తొమ్మిది గంటల వేళ, మా తోటవాడు భాస్కరం వచ్చి, "పక్క వీధి చివర తోలు బొమ్మలాట ఉంది. రా, రా," అని నన్ను కదలేశాడు. నేను మా శ్రీమతిని లేపి, ఇల్లు అప్పగింతలు పెట్టి, వాడితో బయలుదేరాను.

నేను వెళ్ళేసరికి ఆట మొదలయ్యే పోయింది. తెర మీది బొమ్మల్ని బట్టి వాళ్ళు ఆడుతున్నది రామాయణమని, అదిన్నీ సుందరకాండ అని గ్రహించాను. విరామం కోసం అన్నట్టే జుట్టుపోలిగాడు తెర కెక్కేశాడు. చూడగానే నవ్వు తెప్పించే ఇంకో బొమ్మ (పాత్ర) తో వాడు మాట్లాడుతున్నాడు.

జుట్టుపోలిగాడు: నాకు చదువు చెప్పుతా వేంట్రా, గురూ?

గురువు: ఓ, ఏం చెప్పమన్నా వేంటి— తెలుగా, మరాఠీయా, బెంగాలీయా, హిందీయా?

జుట్టుపోలిగాడు: ఏదో ఒకటి. పోనీ హిందీ చెప్పేయ్ వో! మరిగంటే ఫీజెంతేంట్రా, గురూ?

గురువు: నీ కాడెంతుంది?

జుట్టుపోలిగాడు: మూడొందలు.

గురువు: అదిచ్చేయ్, చాలు.

జుట్టుపోలిగాడు కంగారు పడ్డాడు. రెండో వైపుకు తిరిగి, స్వగతంగా, "అమ్మ కొడుకోయ్, అంతా కొట్టేద్దా మనుకుంటన్నాడు. ఎరక్క పోయి నాలిక జారేశాను... కొంపేమునిగినా జీతం గిద్యాపోతే ఇది బిజినె స్సువేలే. . సరే, ట్రై చేద్దాం!" అనుకున్నాడు. మళ్ళీ గురువు వైపు తిరిగాడు.

జుట్టుపోలిగాడు: గురూ, గురూ.

గురువు: ఏంట్రా, చిన్నా?

జుట్టుపోలిగాడు: నా కాడ రెండొందలే ఉన్నాయి రోయ్.

గురువు: పోన్లే, అవిచ్చెయ్, చాలు.

జుట్టుపోలిగాడు అదిరి పడ్డాడు. మళ్ళీ రెండో వైపుకు తిరిగి, "అరెరె, ఎంత పనయింది? వందే ఉందని చెప్పాల్సింది. సరే, చూద్దాం" అనుకున్నాడు.

ఆట చూస్తున్న ప్రేక్షకుల మొహాల్లో చిరునవ్వు పొంగులెత్తాయి. స్టేజికి ముందరగా కూర్చున్న పిల్లలు అప్పుడే పైకి నవ్వేస్తున్నారు.

జుట్టుపోలిగాడు: ఒరేయ్, గురూ!

గురువు: చెప్పరా, చదువు ముఖ్యంరా!

జుట్టుపోలిగాడు: నువ్వన్నది తప్పు. నా కాడ వందే ఉన్నాయ్!

గురువు: పోన్లే, అవే ఇచ్చెయ్.

జుట్టుపోలిగాడు ఈ మాటకు కింద పడిపోయి, పైకి లేచాడు. అనుకున్నాడు: "ఈండి సిగ దరగ—అసలేం లేదన్నా చదువు చెప్పేసేట్టున్నాడు. . . ఇహ చూసుకో మన తడాఖా!" వాడు మళ్ళీ గురువు వైపు తిరిగాడు.

జుట్టుపోలిగాడు: మరిహ అయ్యప్పి మరిచిపో. నా దగ్గిరేం లేదు.

గురువు: ఇంతేనంట్రా, పరవాలేదు. చదువు చెప్తా కాను, రా.

జుట్టుపోలిగాడు: చెప్పు.

గురువు: బైటో అంటే కూర్చోమని, ఉఠో అంటే నుంచోమని.

జుట్టుపోలిగాడు: సరయితే బైటో!

గురువు "బైటో, ఉఠో" అని వరసగా మూడు సార్లు అన్నాడు. ఆ మాటలకు తగినట్టుగా జుట్టుపోలిగాడు కూర్చోవటం, నుంచోవటాలను ఇదే క్రమంలో మూడు సార్లు చేశాడు. నాలుగో సారికి గురువు హఠాత్తుగా క్రమం మార్చేసి, "ఉఠో, బైటో" అన్నాడు. దాంతో, మామూలు క్రమంలోనే కూర్చోవటం, నుంచోవటం చేసిన జుట్టుపోలిగాడు, తప్పు చేసిన వాడయ్యాడు. వెంటనే గురువు జుట్టుపోలిగాడి పిలక పట్టుకుని దవడల మీద ఎడా పెడా వాయించాడు. ఏడుస్తూ జుట్టుపోలిగాడు అన్నాడు: "నన్నెందుక్కొడతావు?"

గురువు: కొట్టడమేంటి, ఇపుడా లెక్క దిద్దాను. ఫుండాకోర్! అబద్ధాలాడి ఫర్ఫర్ర్ గా చెప్పించు కుందామనుకున్నావా?. . . ముందా డబ్బిక్కడెట్టు.

జుట్టుపోలిగాడు జేబులోంచి డబ్బు తీసి గురువు చేతిలో పెట్టాడు. గురువు— "పో, ఇంకెప్పుడూ అబద్ధాలాడకు." అన్నాడు.

ఇద్దరూ తెర మీద నుంచి దిగిపోయారు.

ప్రేక్షకుల్లో నవ్వు సెలయేర్లై, రచ్చబండ తాలూకు రావిచెట్టు గలగలల్లో కలిసిపోయింది. పిల్లల విషయం చెప్పనక్కర్లేదు. వాళ్ళు పగలబడి, పగలబడి నవ్వేస్తున్నారు.

చెప్పొద్దూ... నాకూ, భాస్కరానికీ కూడా నవ్వాగ లేదు.

"క్రొష్ణప్పని చేస్తే నే వొప్పను" అంది. నాకు నవ్వాగక పిలాలున వచ్చేశాను. ఆ భాగవతుడు ఈ మాటలు విన్నాడు కాబోలు, ఆనుకూడా వచ్చాడు. రెండు క్షణాల తరవాత విషాదం తొంగి చూస్తున్న మొహంతో అన్నాడు: "అయ్యా! మీ మాత్రంగా నా మాటల ఆలకించిన వాళ్ళు అరుదు, నా పోష్యం పని చోట్ల అరుదు. పోషించే వాళ్ళు లేక కళ క్రమంగా నశించిపోతూంది. అడుగూ బొడుగుగా మిగిలిన మా బొంట్లకు మీ బోంట్లే ఆధారం. . అయ్యా! ఇది రెండో వేషం. శివ అర్ధనారీశ్వరం. బాబూ! "సెలవు".

ఏదో కీర్తన పాడుకున్నారు వాళ్ళు. హార్మోని మోగుతుండగా హడావుడిగా ఎదురింటి స్త్రైవు కదిలారు. స్త్రై కి చెప్పుకో లేని ఏదో అసంబంతో నా మనస్సు తేలిపోతూండగా, నేను స్త్రై కి లేచ్చాను. ఎవా శ్రీమతి ఇంకా నిర్ఘాంతపోతూ చూస్తూనే ఉంది, సుమ్మంలో!

* * *

మళ్ళీ ఆదివారం వచ్చింది.

జరిగిపోయిన ఇన్స్పెక్షన్‌తో, నా పనితనానికిగాను నేను పొందిన మెప్పుకోళ్ళను నెమరు వేసుకుంటూ


# కొత్త రెక్సోనా
## మీ చర్మాన్ని సంరక్షిస్తుంది...



## మృదువుగా మెరిసేలా ఉంచుతుంది.

కొత్త రెక్సోనాలో ఇప్పుడు, మీకు సొగసునిచ్చి దాన్ని నిలిచేలా చేసే ఒక కొత్త మెరుపుంది.

మీ చర్మ సంరక్షణ కోసం దీనిలో నాలుగు (దేవదారుజాతి), లవంగపట్ట, సరళం—అనే హిమాలయాలోని నాలుగు నూనెలు సమ్మిళితం చేశారు. దీనితో స్నానం చెయ్యండి...మరి మీ చర్మం ఏ తీరులో మెరుస్తుందో మీకు మీరే చూసుకోండి. మీరు స్నానం చేసిన తర్వాత, మీరు ఒక సుతిమెత్తని రెక్సోనా మెరుపు పొరని వంటికి కప్పుకున్న అనుభవం పొందుతారు... మరి రెక్సోనాలోని విలువ వెంటాడే సౌరభం రోజంతా మీతోనే. వేడి నీటి చూడండి.




కొత్త రెక్సోనా మీ చర్మసౌందర్యం కోసం

హిందుస్థాన్ లీవర్ వారి ఉత్పత్తి

